చెస్ విజేతకు అభినందన

ప్రజాశక్తి - మామిడికుదురు

నవ యువ క్రీడ యువజన సేవా సంఘ ఆధ్వర్యంలో రాజోలు ప్రభుత్వ డిగ్రీ కళాశాల్లో వేసవి విజ్ఞాన శిబిరంలో నిర్వహిం చిన మినీ ఒలింపియాడ్ చదరంగం పోటీల్లో అప్పనపల్లికి చెందిన బొంతు హేమేష్ నీల్ చందుసింహ అండర్ -12 విభాగంలో గోల్డ్ మెడల్, అండర్ -14 విభాగంలో బొంతు చందు సింహ క్యాంసం, అండర్-19 స్టేట్ బాక్సింగ్ పోటీల్లో బొంతు గీతికా వేణి గోల్డ్ మెడల్ సాధించారు. విజేతలనుఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు అప్పనపల్లి, ఎంపిటిసి సభ్యురాలు బొంతు నీలిమ, కొండేటి వికాస్, స్టాలిన్, గెడ్డం వెంకటేశ్వరరావు, కొనుకు నాగరాజు తదితరులు అభినందించారు.

నీల్చంద్ను అభినందిస్తున్న ఎంఎల్ఎ

రొయ్యల ధర కౌంట్డౌన్

- ఆగని ధరల పతనం
- మందగించిన 80-100 కౌంట్ కొనుగోళ్లు

ప్రజాశక్తి-రాజోలు

గత కొద్దిరోజులుగా ధరల పతనంతో రొయ్యల సాగుకు భారంగా మారింది. రైతులకు కనకవర్షం కురిపించిన రొయ్య నేడు ధర పత నమై అదే రైతులను నష్టాల ఊబిలో ముంచుతోంది. దళారుల మాయా జాలంతో రొయ్యల ధర వెలవెలబోతోంది. మార్చి ఆరంభంలో మొదలైన ధరల పతనంకొనసాగుతూనే ఉంది. మరోపక్క ఏ కౌంట్ రొయ్యలు ఎప్పుడు కొంటారో ఎప్పుడు నిలిపివేస్తారోననే ఆందోళన రైతులను వేధిస్తోంది. 80-100 కౌంట్ కొనుగోళ్లకు వారం, పది రోజులు నిరీక్షించాలని వ్యాపారులు చెబుతున్నారని సాగు దారు లు వాపోతున్నారు. రోజుల తరబడి సరకు నిల్వ చేయలేని పరిస్థి తుల్లో తమ అవసరాలనువ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపి స్తున్నారు.

రొయ్యల దిగుబడులు వేసవిలో ఆశాజనకంగా ఉంటాయనేది రైతుల నమ్మకం. ఈ సీజన్లో మాత్రం భిన్నమైన పరిస్థితులు ఎదురవుతున్నాయి. మే మొదటి వారంలో కురిసిన అకాల వర్షాలు సాగుపై తీవ్ర ప్రభావం చూపాయి. పగలంతా మండే ఎండలు.. వేధిస్తున్న ఉక్కబోత.. మధ్యలో చెదురుమదురు వర్షాలతో చెరువుల్లో ఆక్సిజన్ లోటు తలెత్తుతోంది. ఇలాంటి తరుణంలో రైతులు రేయింబవళ్లు చెరువుల వద్దే రొయ్యల సంరక్షణకు చర్యలు చేపడుతున్నారు. మరోపక్క మేత ధరలు కిలోకు రూ.27.50కు మించి పెరిగాయి. రొయ్యల కొనుగోళ్ల విషయానికి వచ్చేసరికి వ్యాపారులు సిండికేట్గా మారి 100 నుంచి 80 కౌంట్ సరకుకు కిలోకు రూ.15-25 వరకు తగ్గించేశారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత మూడు వారాల నుంచి 100-80 కౌంట్ రొయ్యలు మార్కెట్లోకి ఎక్కువగా వస్తున్నాయి. ఇదే అదనుగా ఉత్పత్తులను మద్దతు ధరకు కొనుగోలు చేయడానికి ఎవరూ ముందుకు రావడం లేదని రైతులు వాపోతున్నారు.

రొయ్యల పడుతున్న దృశ్యం

పెరిగిన సాగు ఖర్చులు

గతంలో వంద కౌంటు కేజీ రొయ్యల సాగు ఖర్చు రూ.150 నుంచి రూ.160 వరకు ఉండేది. మేత, మందులు, చెరువు లీజు, కూలీల వేతనాలు, కరెంటు బిల్లులు పెరగడంతో వంద కౌంటు కేజీ వనామీ రొయ్యల సాగు ఖర్చు రూ.240కు చేరుకుంది. ప్రస్తుతం మార్కెట్లో వ్యాపారులు కొనుగోలు చేసిన వెంటనే చెల్లించాలంటే రైతుకు కేజీకి రూ 180 ఇస్తున్నారు. మూడు వారాలు ఆగితే రూ.190 చెల్లిస్తున్నారు. ఆక్వా రైతులు కేజీ రూ.50 నుంచి రూ.60 వరకు నష్టపోతున్నారు. ఎకరాకు రూ.లక్షల్లో నష్టం వస్తోంది. ఐదారు నెలలు ఇదే పరిస్థితి ఉంటుందని ఆక్వా మార్కెట్ నిపుణులు అంటున్నారు. మరలా విదేశాలకు ఎగుమతులు ఆర్డర్లు భారీగా వస్తేనే ధరలు పెరుగుతాయని చెబుతున్నారు.

వ్యాపారులు చెప్పిన ధరకే విక్రయించాలి

చింతలపల్లిలో 15 ఎకరాల్లో రొయ్యలు సాగు చేస్తున్నా. 100 కౌంట్ను కిలో రూ.250కు మించి కొనాల్సి ఉండగా ఎక్కడా అమలు కావడం లేదు. వాతావరణ మార్పులతో చెరువుల్లో డిఒ పడిపోయి ఆకస్మికంగా పట్టుబడులు చేయాల్సి వస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో వ్యాపారులు చెప్పిన ధరకే విక్రయించాల్సి వస్తోంది.

- డి.అచ్యుతరామరాజు,ఆక్వా సాగుదారుడు, రాజోలు మండలం

పది రోజుల నుంచి ఎదురుచూపులే

90 కౌంట్ రొయ్యలు విక్రయించేందుకు కంపెనీలను సంప్రదించగా వారం, పది రోజులు ఆగమన్నారు. మరో దారి లేక కిలో రూ.20 తక్కువకు ఎనిమిది ఎకరాల్లోని రొయ్యలు విక్రయించా. అప్పడా సూచనలను వ్యాపారులు ఖాతరు చేయడంలేదు. బిల్లులిచ్చి కొనుగోళ్లు జరపాలని డిమాండ్ చేస్తున్నాం.

-ముదునూరి లతేంద్ర వర్మ,ఆక్వా సాగుదారుడు, రాజోలు

రషీద్ యువతకు ఆదర్శనీయం

జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా

ప్రజాశక్తి-అమలాపురం

క్రికెట్ క్రీడాకారుడు షేక్ రషీద్ స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా యువతకు పిలుపు నిచ్చారు. గురువారం స్థానిక కలెక్టరేట్ నందు ఇండియా అండర్-19 మెన్స్ విభాగంలో వైస్ కెప్టెన్, పపంచ కప్ విన్నర్-2022, ఐపిఎల్-2023 చెన్నై సూపర్ కింగ్స్ విన్నర్ టీం ప్లేయర్గా నిలిచిన షేక్ రషిద్ను ఆయన ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ షేక్ రషీద్ గుంటూరు నగరంలో 2004 సెప్టెంబర్ 24న జన్మించాడన్నారు. జిల్లా ఎస్పి శ్రీధర్ మాట్లాడుతూ చెన్నై సూపర్ కింగ్స్ విన్నర్ టీం ప్లేయర్గా నిలవడం ఎంతో అరుదైన సంఘటనని పేర్కొన్నారు. కోస్తాఆంధ్రకు చెందిన వ్యక్తి కావడం మనందరికీ గర్వకారణమన్నారు. షేక్ రసీదును నేటి యువత స్ఫూర్తిగా తీసుకొని నేటి సమాజంలో వైవిధ్యానికి దారి తీసేలా యువత టీంగా ఏర్పడి క్రీడారంగంలో ఉన్నత శిఖరాల అధిరోహించాలని ఆయన ఆకాం క్షించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ధ్యాన చంద్ర హెచ్ఎం మాట్లాడుతూ స్థానికంగా ఉన్న ప్రతిభా పాటవాల తో ఉన్నత స్థాయికి ఎదగగలమని నిరూపించిన వ్యక్తి షేక్ రషిద్ అన్నారు. భవిష్యత్తులో మరిన్ని క్రీడా విజయాలను రాష్ట్రానికి తీసుకురావాలని ఆకాంక్షించారు.. షేక్ రషీద్ తండ్రి బలిషా మాట్లాడుతూ తన కుమారుడు ఈ స్థాయికి చేరడానికి తాను ఎంతో కష్టపడ్డానని అన్నారు. విజేత షేక్ రషీద్ మాట్లాడుతూ క్రీడా పోటీలలో ప రాజయాలు పొందినంత మాత్రాన నిరాశ నిస్పృహలతో కుంగిపోకూడదన్నారు. ప్రాక్టీస్ చేస్తూ మెరుగైన పనితీరు కనబరిచి విజయాలను చేరుకోవా లన్నారు ఈ కార్యక్రమంలో క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ కె శివరాం కుమార్, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు కలెక్టరేట్ పరిపాలన అధికారి కాశీ విశ్వేశ్వర రావు, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ చీఫ్ కోచ్ సురేష్ కుమార్, సెక్షన్ అధికారిని రమణకుమారి కలెక్టరేట్ సిబ్బంది, క్రికెట్ క్రీడాభిమానులు యువత పాల్గొన్నారు.

క్రికెటర్ రషీద్ ను సత్కరిస్తున్న కలెక్టర్, ఎస్పి, జెసి

జూలై 15 నాటికి నాట్లు పూర్తి చేయాలి

వ్యవసాయ శాఖ ఎడిఎ నాగేశ్వరరావు

ప్రజాశకి-ఆలమూరు

ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ కి సంబంధించి జూలై 15 నాటికి వ్యవసాయ సబ్ డివిజన్లో గల మండపేట, కపిలేశ్వరపురం, ఆలమూరు, రాయవరం మండలాల్లో వరి నాట్లు పూర్తి చేయాలని ఆలమూరు వ్యవసాయ సహాయ సంచాలకులు (ఎడిఎ)కె.నాగేశ్వరరావు తెలిపారు. ఆలమూరు వ్యవసాయ సబ్ డివిజన్లో గల నాలుగు మండలాల్లో 56 వేల ఎకరాల్లో వరి సాగు సన్నద్ధం అవుతున్నారన్నారు. మే మొదటి వారంలోని సాగునీటికి డెల్టా కాలువల ద్వారా నీటిని వదిలారని ఇప్పటికే కొన్ని మండలాల్లో ఏరువాక ప్రారంభం అయిందన్నారు. ఖరీఫ్ కు రైతుల వద్ద సొంతంగా తయారు చేసుకున్న ఎంటియు 1318 రకం వరి విత్తనాలు అధికంగా ఉన్నాయన్నారు. అలాగే అన్ని రైతు భరోసా కేంద్రాల్లో ఎంటియు 7029 రకం వరి విత్తనాలు రైతులకు అందు బాటులో ఉన్నాయని అవసరమైన రైతులు తీసుకోవచ్చుని ఎడిఎ తెలిపారు. అలాగే ముందస్తు ప్రణాళిక ప్రకారం ఎరువులు కొరత లేకుండా ఒక్కొక్క ఆర్బికేలో 20 టన్నుల ఎరువులను సిద్ధం చేసినట్లు తెలిపారు. అలాగే అన్ని మండలాల్లో రైతు భరోసా నమోదు పూర్తిస్థాయిలో జరిగిందని అన్నారు. జూలై 15 నాటికి వరి నాట్లు పూర్తయితే నవంబరు చివరినాటికి వరి పంట చేతికి వస్తుందన్నారు. అకాల వర్షాల నుండి తమ పంటను కాపాడుకోవచ్చుని అన్నారు. ఆయన వెంట ఎఇఒ కిషోర్ బాబు ఉన్నారు.



కె.నాగేశ్వరరావు

716 మందికి ఇళ్ల పట్టాల పంపిణీ

ప్రజాశక్తి-రామచంద్రపురం

నవరత్నాలు పేదలందరికీ ఇల్లు కార్యక్రమం లో భాగంగా మండలంలోని హసన్ బాద గ్రామంలో గురువారం జగనన్న ఇళ్ల పట్టాలను రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం సిఎం జగన్ గృహ నిర్మాణ రంగంలో పేద వారికి గృహ నిర్మాణం చేపట్టడం, మౌలిక సదుపాయాలు రోడ్లు, డ్రైయిన్లు, తాగునీరు, విద్యుత్ సౌకర్యంకల్పించే విధంగా కషిచేస్తున్నారన్నారు. నియోజకవర్గంలో 15 వేల మందికి రాజకీయాలకు అతీతంగా పట్టాల పంపిణీ చేశామన్నారు. హసన్బాదలో సుమారు 18 ఎకరాల స్థలాల్లో 747 మంది లబ్ధిదారులకు మంత్రి పట్టాలు అందజేశారు. ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. కార్యక్రమంలో మండల ఎంపిపి అంబటి భవాని, మార్కెట్ కమిటీ ఛైర్మన్ పండు గోవిందరాజు, తహశీల్దార్ తేజేశ్వర్ రావు, ఎంపిడిఒ సలట్ రాజు,సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులుతదితరులు పాల్గొన్నారు.

పట్టాల పంపిణీ చేస్తున్న మంత్రి వేణు

అధ్యాపకులకు ముగిసిన శిక్షణ

ప్రజాశక్తి-కాట్రేనికోన

చెయ్యేరు శ్రీనివాసా స్వయం ప్రతిపత్తి ఇంజినీరింగ్ కళాశాల్లో నాలుగు రోజులపాటు నిర్వహించిన అధ్యాపక నైపుణ్య శిక్షణా తరగతులు గురువారంతో ముగిశాయి. అధ్యాపక శిక్షణా నిపుణురాలు ఎన్ఐటిటిటిఆర్ కలకత్తాకు చెందిన డాక్టర్ ఊర్మిళా కార్ మాట్లాడుతూ ఈ శిక్షణా కార్యక్రమం ద్వారా, బోధకుల అభ్యసన, బోధనా నైపుణ్యముల మెళకువలు వంటి విషయాలపై అవగాహన కల్పించామన్నారు. కార్యక్రమంలో కళాశాల సెక్రెటరీ అండ్ కరెస్పాండెంట్ డివిఎస్ఎస్.వర్మ, కళాశాల ప్రిన్సిపల్, సభాధ్యక్షులు డాక్టర్ సిహెచ్వివిఎస్.పరమేశ్వరరావు, పాలక వర్గ సభ్యులు రమేష్ రాజు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.



భూమి పూజ చేస్తున్న ఎంఎల్ఎ చిర్ల

శెట్టిబలిజల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

ప్రజాశక్తి - ఆలమూరు

శెట్టిబలిజల సంక్షేమానికి వైసిపి ప్రభుత్వం కృషిచేస్తోందని ఎంఎల్ఎ, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఎర్ర కోలనీ సమీపంలో కేటాయించిన 50 సెంట్ల భూమిలో రూ.కోటి వ్యయంతో నిర్మాణం తలపెట్టిన శెట్టిబలిజ కమ్యూనిటీ హాలు (కల్యాణ మండపం) నిర్మాణానికి గురువారం ఆయన భూమి పూజ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రైవేటు కల్యాణ మండపాలకు దీటుగా సకల సౌకర్యాలతో ఈ కమ్యూనిటీ హాల్ నిర్మిస్తామని హామీ ఇచ్చారు. కొత్తపేట నియోజకవర్గంలో కొత్తపేట, దేవరపల్లి, ఆలమూరుల్లో మూడు కల్యాణ మండపాలను అత్యాధునిక హంగులతో ఓ పైలట్ ప్రాజెక్టుగా తీసుకొని నిర్మాణాలు చేస్తున్నట్లు ఎంఎల్ఎ చిర్ల వెల్లడించారు. కార్యక్రమంలో ఎంపిపి తోరాటి లక్ష్మణరావు, వైసిపి మండల కన్వీనర్, సర్పంచ్ తమ్మన శ్రీనివాస్, సర్పంచ్ గుణ్ణం రాంబాబు, రావాడ సత్తిబాబు, యణమదల నాగేశ్వరరావు, వనుం జార్జి బాబు, ఎంపిడిఒ జాన్లింకన్, తహశీల్దార్ ఐపి.శెట్టి, డిటి జానకి రామయ్య, ఇఒపిఆర్డి రాజ్కుమార్, సెక్రటరీ సంజీవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కౌలు రైతుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి -ఐ.పోలవరం

కౌలు రైతుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన కౌలు రైతుల రక్షణ యాత్ర గురువారం పాతఇంజరం, టి.కొత్తపల్లి, పెదమడి, ఐ.పోలవర, బాణాపురం, మురమళ్ల గ్రామాల్లో సాగింది. కౌలు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం బాలకృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కారెం వెంకటేశ్వరరావు, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కౌలు రైతు సంఘం కార్యదర్శి పీతల రామచంద్రరావు, కాకినాడ జిల్లాకౌలు రైతు కార్యదర్శి వల్లు రాజబాబు, సిఐటియు జిల్లా కార్యదర్శి జి.దుర్గాప్రసాద్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ భూ యజమానుల ఒప్పంద పత్రంతో నిమిత్తం లేకుండా కౌలు రైతులందరికి గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. పంట సాగు చేస్తున్న కౌలు రైతులకు పంట రుణాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. 2019లో వచ్చిన వై సి పి ప్రభుత్వం 2011లో వచ్చిన ఎల్ ఇ డి చట్టం రద్దు చేసి సిసిఆర్సి చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు. దీని వల్ల కౌలు రైతుకు నష్టం జరుగుతుందన్నారు. చట్టాన్ని సవరించాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగానాలుగు జీపు జాతాలు ప్రచారం చేస్తున్నాయన్నారు. కార్యక్రమంలో టి.శ్రీరామ మూర్తి, బల్ల పర్వతాలు, కనపాల స్వామి, పేరాబత్తుల స్వామి నాయుడు, పాటి వెంకటేశ్వ ర్లు, సత్యనారాయణ, కౌలు రైతులు పాల్గొన్నారు.

ఐ.పోలవరంలో జరిగిన జీపుజాతాలో పాల్గొన్న నాయకులు

వైసిపి పాలనలో అభివృద్ధి శూన్యం

ప్రజాశక్తి-రాజోలు

వైసిపి పాలనలో సంక్షేమ, అభివృద్ధి శూన్యమనిని టిడిపి వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బోళ్ళ వెంకటరమణ విమర్శించారు. గురువారం రాజోలులో వెంకటరమణ విలేకరులతో మాట్లాడారు. నాలుగేళ్లలో వైసిపి పాలనలో రాష్ట్రం అధోగతి పాలయ్యిందని అన్నారు. వైసిపి ప్రభుత్వం సంక్షేమ పథకాలకు నిధులు కేటాయించలేక విద్యుత్ బిల్లులు, పక్కా ఇళ్ళు, వాహనాలు సాకుగా చూపి లబ్దిదారులలో కోత పెట్టుకుంటూ వస్తోందని మండిపడ్డారు. ఇటువంటి తరుణంలో టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు ఇటీల రాజమహేంద్రవరంలో జరిగిన మహానాడులో ప్రకటించిన మినీ మేనిఫెస్టో ఈ రాష్ట్ర ప్రజలకు ఒక ఆశాజ్యోతిగా కనిపిస్తోందన్నారు

కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణపై హర్షం

ప్రజాశక్తి-అమలాపురం

కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తూ బుధవారం క్యాబినెట్ తీసుకున్న నిర్ణయంపై వారు హర్షం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి పినిపే విశ్వరూప్ సమక్షంలో కాంట్రాక్టు ఉద్యోగులు గురువారం అమలాపురం పట్టణంలో సిఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం మంత్రి విశ్వరూప్ మాట్లాడుతూ త్వరలో జిఒ కుడా విడుదల అవుతుంది అన్నారు. కార్యక్రమంలో కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు జెవిఎస్ఆర్.ప్రసాద్, కె.మాచరరావు, ఎంవి.రావు, సద్గుణ రావు, శ్రీపతి వర్మ, నాయుడు, జివి. రమణ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట తుని వైసిపి పరిశీలకుడు చెల్లిబోయిన శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

మంత్రి విశ్వరూప్ ను సత్కరిస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు

క్రమబద్ధీకరణపై సిఎం జగన్కు కృతజ్ఞతలు

అంబాజీపేట వైద్య ఆరోగ్యశాఖలో రెండు దశాబ్దాల నుంచి కాంట్రాక్ట్ ఉద్యోగులుగా పని చేస్తున్న వారిని క్రమబద్ధీకరిస్తూ క్యాబినెట్ తీసుకున్న నిర్ణయంపై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పారామెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు జె.వి.ఎస్. ఆర్.ప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. అంబాజీపేట లో గురువారం ఆయన ప్రజాశక్తి తో మాట్లాడుతూ అప్పటి ప్రతిపక్ష నేత, ప్రస్తుత సిఎం జగన్ పాదయాత్ర పర్యటనలో కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులైరేజన్ విషయం ఆయనకి తెలియజేశామన్నారు. అర్హులైన వారందరికీ రెగ్యులర్ చేస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చుకున్నారని ఆనందం వ్యక్తం చేశారు. కాంట్రాక్టు ఉద్యోగులు దశాబ్దాల తరబడి క్రమబద్ధీకరణ కు నోచుకోక చాలీచాలని వేతనాలతో అవస్థలు పడ్డారన్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ చేయడంపై సిఎం జగన్కు ధన్యవాదాలు తెలిపారు.

జెవిఎస్ఆర్.ప్రసాద్

కేశవరంలో భవననిర్మాణాన్నిపరిశీలిస్తున్న సిడిపిఒ

చురుగ్గా అంగన్వాడీ భవనాల నిర్మాణం

ప్రజాశక్తి-మండపేట

నాడు-నేడు పనుల్లో భాగంగా సాటిలైట్ ఫౌండేషన్ స్కూల్గా అభివద్ధి చేస్తున్న అంగన్వాడీ భవనాల నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. మండపేట ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని మండలంలోని కేశవరం గ్రామంలో మూడు కేంద్రాల నిర్మిస్తుండగా ద్వారపూడి, చిన్నద్వారపూడి గ్రామాలలో ఆరు కేంద్రాలు నిర్మించాల్సి ఉండగా ప్రస్తుతం నాలుగు కేంద్రాల నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఒక్కో కేంద్రానికి రూ.16 లక్షలు అంచనా కాగా భవన నిర్మాణానికి రూ.13.5 లక్షలు, ఫర్నీచర్కు రూ.2.5లక్షలు ప్రభుత్వం కేటాయించిందని వివిధ స్థాయిల్లో నిర్మాణ పనులు జరుగుతున్నాయని సిడిపిఒ గజలక్ష్మి అన్నారు. అంతేకాకుండా ఆలమూరు, కె. గంగవరం, కపిలేశ్వరపురం మండలాల్లోని చొప్పెల్ల, గుమ్మిలేరు, మడికి, పెదపల్ల, సందిపూడి, సత్యవాడ, ఎర్రపోతవరం తదితర గ్రామాల్లో భవనాల నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. త్వరితగతిన నిర్మాణ పనులు పూర్తి చేయాలని చిన్నారుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎఎస్పి ఖాదర్ భాషా

మహిళా పోలీసుల పాత్ర ప్రశంసనీయం

ప్రజాశక్తి-అమలాపురం

ప్రస్తుత సమాజం లో మహిళా పోలీసుల పాత్ర ప్రశంసనీయమన జిల్లా ఎఎస్పి ఖాదర్ బాషా అన్నారు. ప్రతి మహిళా పోలీస్ బాధ్యత గా వ్యవహరించాలన్నారు. అమలాపురం పంచాయతీ రాజ్ గెస్ట్ హౌస్ సెమినార్ హాల్లో అమలాపురం నియోజకవర్గం స్థాయి మహిళా పోలీసులతో గురువారం సమావేశం నిర్వహించారు. మహిళా పోలీసుల విధులు, మహిళా భద్రత విషయంలో తీసుకోవాల్సిన అంశాలను వివరించారు. జిల్లా ఎస్పి ఎస్.శ్రీధర్ ఆదేశాలు మేరకు ఈ అవగాహనా సమావేశం ఏర్పాటు చేశామన్నారు. సమా వేశానికి అమలాపురం డిఎస్పి ఎం.అంబికా ప్రసాద్, దిశా డిఎస్పి ఎస్.మురళీ మోహన్, అమలాపురం టౌన్ సిఐ దుర్గా శేఖర్ రెడ్డి, అమ లాపురం రూరల్ సీఐవీరబాబు, ఎస్ఐ ప్రభాకర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

అల్లవరం ఎంపిపి శేషారావుకు అస్వస్థత

ప్రజాశక్తి-అమలాపురం

అల్లవరం మండలం ఎంపిపి ఇళ్ల శేషారావు అస్వస్థతకు గురయ్యారు. ఆయన అమలాపురం సాయి సంజీవని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఎంపిపిని మంత్రి పినిపే విశ్వరూప్ గురువారం పరామర్శించారు. ఆయన వెంట తుని వైసిపి పరిశీలకుడు చెల్లుబోయిన శ్రీనివాసరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ రుద్రరాజు నాని రాజు తదితరులు ఉన్నారు.

కార్టూ'నిజం'

చేసేవన్నీ... లోపాలు, పాపాలు.. 'పాలు' సంగతి మాత్రం పట్టించుకోరు..!!!

అయినవిల్లిలో నిత్యాన్నదానానికి విరాళం

ప్రజాశక్తి-అయినవిల్లి

అయినవిల్లి విఘ్నేశ్వర స్వామి ఆలయంలో నిత్యాన్నదానానికి అమెరికాకు చెందిన ప్రబల మాధవి, కష్ణ రమేష్ కుటుంబ సభ్యులు రూ.1,11,116 చెక్కును విరాళంగా గురువారం అంద జేసినట్లు ఆలయ ఇఒ సతీష్ రాజు తెలిపారు. ముందుగా దాతలు స్వామి వారిని దర్శించి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. వీరికి ఆలయ ప్రధాన అర్చకులు వేద ఆశీర్వచనం అందజేసి, శేష వస్త్రాలతో సత్కరించి, స్వామి వారి చిత్రపటం బహూకరించారు.

దాతలకు చిత్రపటాన్ని అందిస్తున్న దృశ్యం

ఆహార పదార్థాలపై ఒకటే ట్యాక్స్ వేయాలి

ప్రజాశక్తి-మండపేట

ఆహార పదార్థాలన్నిటిపై ఒకే విధానమైన టాక్స్ ఉండేలా చూడాలని రాష్ట్ర ఆర్థిక శాఖామంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్రెడ్డిని స్వీట్స్, నమ్కిన్స్ తయారీ సంస్థల ప్రతినిధులు కోరారు. గురువారం మంత్రిని కలిసిన ఫెడరేషన్ ఆఫ్ స్వీట్స్, నమ్మిన్స్ మాన్యుఫాక్చురర్స్ ఇచ్చిన పిలుపు మేరకు ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ సురుచి ఫుడ్స్ అధినేత పోలిశెట్టి మల్లిబాబు, బాలాజీ స్వీట్స్ అధినేత శ్రీనివాస్, శర్వాణి స్వీట్స్ అధినేత ప్రభాకర్ వర్మలు ప్రస్తుత జిఎస్టి విధానంతో తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఆయనకు వివరించి వినతిపత్రం అందజేశారు. వస్తువు తయారీ విధానంపై జిఎస్టి కాకుండా వస్తువు వినియోగంపై జిఎస్టి ఉండాలన్నారు.

మంత్రికి వినతిపత్రం అందిస్తున్న మల్లిబాబు

విద్యాకానుక మెటీరియల్ పంపిణీపై సూచనలిస్తున్న ఆర్జెడి నాగమణి

విద్యాకానుక స్టాక్ పాయింట్ పరిశీలన

ప్రజాశక్తి- ఐ.పోలవరం

మండలకేంద్రంలోఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,ప్రాథమిక పాఠశాలలో ఉన్న విద్యార్థులకు సంబంధించిన జగనన్న విద్యా కానుక స్టాక్ పాయింట్ లో ఉన్న మెటీరియల్ ను, గురువారం రీజినల్ జాయింట్ డైరెక్టరు జి.నాగమణి పర్యటించి నాణ్యతను పరిశీలించారు. జగనన్న విద్యా కానుక మెటీరియల్ స్కూల్ పాయింట్ కు పంపిణీ చేయుటకు సిఆర్పి, పిటిఐలకు, ఆఫీసు సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు. జగనన్న విద్యా కానుక స్టాక్ పాయింట్ నిర్వహణ, ఎన్రోల్మెంట్ డ్రైవ్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు వీధి సురేష్ బాబును అడిగి తెలుసుకుని సంతప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఎంఆర్సి, సిబ్బంది, సిఆర్పిలు ఉన్నారు.

విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

ఆత్రేయపురం రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న జగనన్న విద్య కానుక కిట్లను సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఒ నాతి బుజ్జి అన్నారు. గురువారం ఆమె బలొల్ల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల్లో ఏర్పాటు చేసిన 'జగనన్న విద్యాకానుక' స్టాక్ పాయింట్ను, 'క్వాలిటీ వాల్'ను ఎంఇఒ వరప్రసాద రావు తో కలిసి పరిశీలించారు. నూతన విద్యాసంవత్సరంలో పాఠశాలలు తెరచేలోగా విద్యార్థులకు జెవికె కిట్లు అందించాలన్నారు.

సాయం అందజేస్తున్న గుడ్ సీడ్ ఫౌండేషన్ సభ్యులు

గుడ్ సీడ్ రూ.25 వేల ఆర్థిక సాయం

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

ఉప్పలగుప్తం పంచాయతీ పేరాయిచెరువులో రామాలయ నిర్మాణానికి గుడ్సీడ్ ఫౌండేషన్ ఫౌండర్, అమలాపురం నియోజకవర్గ వైసిపి నాయకులు కుంచే రమణారావు ఆర్థిక సాయం అందించారు. ఆలయ కమిటీ సభ్యులు పెయ్యల చిట్టిబాబు, సత్యనారాయణ, పరమట లవరాజు, దోనిపాటి శివశంకర్, సత్యనారాయణ, సింహాద్రి, కొల్లు సత్యనారాయణ, గెడ్డం మోహన్ లకు గురువారం రూ.25 వేల సాయాన్ని గుడ్ సీడ్ ఫౌండేషన్ సభ్యులు అందజేశారు. రామాలయ నిర్మాణానికి ఆర్థిక సాయం అందజేసిన రమణారావుకు ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

నేరాలు ఘోరాలు

గుర్తు తెలియని మృతదేహం స్వాధీనం

ప్రజాశక్తి-రావులపాలెం

రావులపాలెంలోని సెయింట్ పాట్రిక్స్ విద్యాసంస్థలకు ఎదురుగా గల జాతీయ రహదారి పక్కన ముళ్ళ పొదల్లో గురువారం వ్యక్తి మృతదేహాన్ని రావులపాలెం పోలీసులు గుర్తించారు. 30 నుంచి 35 సంవత్సరాల వయస్సు కలిగిన అతడి వివరాలు తెలిస్తే తమకు సమాచారం అందించాలన్నారు.

వాహనదారులకు జరిమానా

ప్రజాశక్తి - చాగల్లు

వాహనాలకు సంబంధించి సరైన పత్రాలు లేకపోవడంతో 15 మంది ద్విచక్ర వాహనదారులకు రూ.4,800 జరిమానా విధించినట్లు ఎస్ఐ సిహెచ్‌వి.రమేష్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ సరైన డాక్యుమెంట్లు. నెంబర్ ప్లేట్లు లేని వాహనాలకు కౌన్సిలింగ్ ఇచ్చి జరిమానా విధించినట్లు తెలిపారు. వాహనదారుడు బండికి సంబంధించిన పత్రాలు, హెల్మెట్, లైసెన్స్‌ను తప్పని సరిగా కలిగి ఉండాలన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో సామగ్రి దగ్ధం

ప్రజాశక్తి - తాళ్లపూడి

తాళ్లపూడి శివారు బుధవారం అర్ధరాత్రి మాజీ ఉద్యోగి అమ్మాజీ ఇంట్లో షార్ట్ సర్క్యూట్ సంభవించింది. ఉక్కపోతగా ఉన్న కారణంగా నిద్రలేవటంతో లైట్లు వెలగలేదు. ఎసి కూడా పనిచేయడం లేదని గుర్తించిది. గదంతా పొగతో నిండిపోవడంతో వెంటనే బయటకు వచ్చింది. షార్ట్ సర్క్యూట్ కారణంగా ఇంటిలోని ఎలక్ట్రికల్ వస్తువులతో పాటూ బీరువాలో డాక్యుమెంట్లు, దుస్తులు సైతం కాలిపోయాయి. స్థానికులు కొవ్వూరు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. వారు వచ్చి మంటలను అదుపు చేశారని బాధితురాలు తెలిపారు.

సారా కేసుల్లో పలువురు అరెస్టు

ప్రజాశక్తి - పెద్దాపురం, గండేపల్లి

పెద్దాపురం మండలం మర్లావ, కాండ్రకోట గ్రామాల్లో ఎస్ఇబి సిఐ కెవి.స్వామి ఆధ్వర్యంలో గురువారం సారా బట్టీలపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 25 లీటర్ల సారా, సారా తయారీకి ఉపయోగించే 120 కేజీల బెల్లం స్వాధీనం చేసుకున్నట్టు ఎస్ఇబి ఎస్ఐ వై.నాగేంద్ర కృష్ణ తెలిపారు. ఈ దాడుల సందర్భంగా సారా తయారీకి సిద్ధంగా ఉంచిన 600 లీటర్ల బెల్లపు ఊట ను ధ్వంసం చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో ముగ్గురిని అరెస్టు చేశామన్నారు. ఈ దాడుల్లో ఎఇఎస్ అజయ్ కుమార్ సింగ్, సిఐ సునీల్ కుమార్, డిటిఎఫ్ ఇన్‌స్పెక్టర్ బి.వెంకటేశ్వరరావు, కె.గిరిధర్, సిబ్బంది పాల్గొన్నారు. గండేపల్లి మండలం తాళ్లూరు గ్రామ శివారున బైకుపై సారా రవాణా చేస్తుండగా పిల్లి వెంకటేష్‌ను పోలీసులు అదుపులో తీసుకున్నారు. సామర్లకోటకు చెందిన అతని వద్ద నుంచి 10 లీటర్లు నాటుసారా బైకు స్వాధీనం చేసుకున్నట్టు ఎస్ఐ గణేష్ కుమార్ తెలిపారు.

సీతారాంపురంలో చోరీలు

ప్రజాశక్తి - తాళ్లరేవు

తాళ్ళరేవు మండలం కోరంగి పంచాయతీ సీతారాంపురంలో నాలుగు గృహాల్లో దొంగలు పడ్డారు. మొబైల్ ఫోన్లు, నగదు, బైకులను అపహరించారు. కోరంగి పోలీసులు తెలిపిన వివరాల మేరకు వేసవి కాలం కావడంతో తలుపులు తీసి నిద్రపోతున్న గహాల్లో ఈ దొంగతనాలు జరిగినట్టు తెలిపారు. ఈ మేరకు తాళ్లరేవు సచివాలయం కార్యదర్శి ఎం.వేణుగోపాల్ బైకు, దుప్పి వాసుదేవ ఇంట్లో రెండు మొబైల్ ఫోన్లు, సూర్యనారాయణ ఇంట్లో మొబైల్ ఫోన్, యాదవుల వీధిలో రెండు మొబైల్ ఫోన్లు పోయినట్లు ప్రజల నుంచి ఫిర్యాదులు వచ్చాయన్నారు. బైకుకు సంబంధించి ఆన్‌లైన్ యాప్‌లో రిజిస్టర్ చేసినట్లు, ఫోన్లు ట్రాకింగ్ చేస్తున్నట్టు ఎస్ఐ పి.శ్రీనివాస్ కుమార్ తెలిపారు.

దొంగ అరెస్టు : 27 బైకులు స్వాధీనం

ప్రజాశక్తి - అంబాజీపేట

మోటార్‌సైకిళ్లు చోరీ చేసిన నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. గురువారం పోలీసులు వివరాలు ఇవి..ఎస్‌పి ఆదేశాల మేరకు కొత్తపేట డిఎస్‌పి కెవి.రమణ పర్యవేక్షణలో పి.గన్నవరం సిఐ డి.ప్రశాంత్ కుమార్ ఆధ్వర్యంలో ఎస్ఐ ఎ.చైతన్యకుమార్ క్రైమ్ సిబ్బంది ప్రత్యేక దష్టి సారించి కేశవరపు సుబ్రహ్మణ్యం(సుబ్బు) ని బుధవారంఅరెస్టు చేసి విచారణ చేశారు. నిందితుడి వద్ద నుంచి 27 మోటారు సైకిళ్లు స్వాధీనం చేసుకున్నామన్నారు. అంబాజీపేట స్టేషన్ పరిధిలో మూడు, పి.గన్నవరం పరిధిలో నాలుగు, పాలకొల్లుకు చెందిన ఒకటి, మరో 13 వాహనాలు సంబంధించి పూర్తి వివరాలు నిర్ధారణ కాలేదన్నారు. ఈనెల 7న అరెస్టు చేసి అమలాపురం జెఎఫ్‌సిఎమ్ కోర్టు కి అప్పగించామన్నారు.

ఎసిబి వలలో ఎంఇఒ

ప్రజాశక్తి-రౌతులపూడి

పాఠశాల గుర్తింపు రెన్యువల్ నిమిత్తం యాజమాన్యం నుంచి లంచం తీసుకుంటూ రౌతులపూడి ఎంఇఒ ఎస్‌వి.నాయుడు దొరికిపోయారు. ఎసిబి ఎఎస్‌పి సౌజన్య తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రౌతులపూడి మండలం బంగారయ్యపేట సమీపంలోని స్వర్ణ భారతి స్కూల్ రికగ్నైజేషన్ నిమిత్తం ఎంఇఒ రూ.10 వేలు డిమాండ్ చేశారు. రూ.7,500 ఇచ్చేందుకు అంగీకారం కుదిరింది. ఈ విషయమై యాజమాన్యం 14400 ఫిర్యాదు చేయగా గిడజాం రావి చెట్టు వద్ద ఎంఇఒ డబ్బులు తీసుకుంటుండగా పట్టుకుని, ఎంఇఒ కార్యాలయంలో విచారణ నిర్వహించారు. రాజమండ్రి ఎసిబి కోర్టుకు తరలిస్తున్నామన్నారు.

మహారాజా బ్యాంక్ ప్రారంభం

ప్రజాశక్తి-కాకినాడ

ది మహారాజా కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ కాకినాడలోని భానుగుడి జంక్షన్లో గురువారం ఘనంగా ప్రారంభించారు. ఈ బ్యాంకును కాకినాడ ఎంపీ వంగా గీత రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ బ్యాంక్ ఉన్నత స్థాయికి ఎదగాలని, ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించాలని అన్నారు. కాకినాడ నగరంలో మహారాజా బ్యాంక్ ప్రారంభించడం పట్ల ఎంపీ గీత ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జెఎన్‌టియుసి విసి జివిఆర్ ప్రసాదరాజు, కాకినాడ టౌన్ బ్యాంక్ చైర్మన్ చిట్టూరి రవీంద్ర, కిమ్స్ చైర్మన్ కె.సత్యనారాయణ రాజు, శ్రీ బ్యాంక్ చైర్మన్ సిహెచ్‌ఎస్ ఎస్‌ఆర్‌కె.చౌదరి, టౌన్ హాల్ అధ్యక్షుడు కె.బామిరెడ్డి, పిఠాపురం మాజీ ఎంఎల్‌ఎ ఎస్విఎస్ఎన్ వర్మ, మహారాజా బ్యాంక్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం.రామకృష్ణంరాజు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఫైడా వెంకటనారాయణ, ఫైడా సంస్థల అధినేత ఫైడా కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.

పంట కాల్వల ఆధునికీకరణ ఏదీ..

ప్రజాశక్తి - తాళ్లరేవు

రబీ సాగు పూర్తయ్యి సాగునీరు నిలుపుదల చేసి సుమారు రెండు నెలలు గడుస్తున్నా పంట కాల్వలకు నేటికీ ఎటువంటి ఆధునికీకరణ పనులు చేపట్టకపోవడంతో రైతాంగం ఆందోళన చెందుతోంది. పంట కాల్వల ఆధునీకరణ లేక, రైతుకు సకాలంలో సాగునీరందక మండలంలోని రైతాంగం ఆందోళన చెందుతున్నారు. తాళ్ళరేవు మండలం కోరంగి శివారులో సుమారు 11,500 హెక్టార్లలో సాగు భూములు ఉండగా సుమారు 8 వేల ఎకరాల్లో వరి సాగు చేస్తున్నారు. గత కొన్నేళ్లుగా మండలంలో నీటి ఎద్దడి సమయంలో సకాలంలో నీరందక రైతాంగం నానా ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. వేసవిలో సాగునీటి కాలువలకు చేపట్టాల్సిన మరమ్మతు పనులు సకాలంలో చేపట్టకపోవడం వల్ల శివారు భూములకు మరింత ఎక్కువగా నీటి ఎద్దడి తలెత్తనుంది. అటువంటి పరిస్థితులు పునరావతం కాకుండా పంట కాలువలు అన్నిటినీ ఎత్తు పల్లాలు సరి చేసి, పలుచోట్ల డ్యాములు, తూరలు నిర్మించి వంటకాలువ గట్లు సరి చేయాల్సి ఉంది. నేటి వరకు ఎటువంటి ఆధునీకరణ పనులు చేపట్టకపోవడం వల్ల ఈ ఏడాది ఖరీఫ్ సాగు ఏమవుతుంది, కొత్త ఏడాదిలో ఖరీఫ్, రబీ సాగు పరిస్థితి ఏంటని రైతాంగం ఆలోచనలో పడ్డారు. ప్రభుత్వం, అధికారులు కాలువల ఆధునీకరణ పట్ల దృష్టి సారించకపోవడంతో రాబోయే సాగుకు సాగునీరు ప్రశ్నార్ధకం కానుంది. తాళ్ళరేవు మండలంలో రూ.కోటీ 80 లక్షలతో ఆధునికీకరణ పనులకు ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపినట్లు ఇరిగేషన్ ఎఇ జి.ఈశ్వరరావు తెలిపారు. ఇరిగేషన్ అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదించిన నిధులు మంజూరు కాలేదని అధికారులు చెబుతున్నారు. కేవలం కాలువల్లో గుర్రపుడెక్క తొలగించడానికి మాత్రమే నిధులు మంజూరు చేసినట్లు అధికారులు చెబుతున్నారు. అది కూడా కాలువ నీరు వచ్చిన తర్వాత గుర్రపు డెక్క కొన్ని చోట్ల తీయడానికి మాత్రమే అనుమతులు వచ్చిందని అంటున్నారు. ఇదిలా ఉండగా ఈ ఏడాది జూన్ ఒకటో తేదీనే ప్రభుత్వం సాగునీరు విడుదల చేసినప్పటికీ మండలంలోని శివారు ప్రాంతాలకు ఇంకా సాగునీరు రాలేదు. కపిలేశ్వరపురానికి రెండు కిలోమీటర్ల దూరంలో పంట కాలవపై పుట్ పాత్ బ్రిడ్జి నిర్మిస్తుండటంతో అక్కడ సాగునీరు నిలిచిపోయింది. అది పూర్తి కావడానికి ఇంకా సుమారు నాలుగు రోజులు పట్టే అవకాశం ఉందని అధికారులు అంటున్నారు. అదేజరిగితే ఈ నెల 15వ తేదీనాటికి గాని సాగునీరు అందే పరిస్థితి లేదు. సామాన్యంగా జూన్ మొదటి వారంలో సాగునీరు విడుదల చేసి ఉంటే సక్రమంగా పూర్తిస్థాయిలో వచ్చి ఉంటే ఇప్పటికే రైతులు ఏరువాక సాగించి పనులు మొదలుపెట్టి ఉండేవారు. నేటికీ సాగునీరు విడుదల కాకపోవడంతో ఖరీఫ్ సాగు ఆలస్యం అవుతుందని రైతాంగం ఆందోళన చెందుతున్నారు. ఖరీఫ్ ఆలస్యమైతే రబీలో తుపానులు, వానలకు చిక్కుకుని రైతాంగం నష్టాలకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు పూర్తిస్థాయి పూర్తిస్థాయిలో సాగునీటిపై దృష్టి సారించి రైతాంగం, రైతాంగానికి సాగునీరు వెంటనే అందించి ఇబ్బందులను తొలగించాలని తాళ్లరేవు మండల రైతులు కోరుతున్నారు.

తాళ్లరేవులో ఆధునికీకరణ పనులు చేపట్టని ఇరిగేషన్ ఛానల్

పోలీస్ కానిస్టేబుల్ ఫలితాల్లో విజేతలు వీరే

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి పోలీస్ డిపార్ట్మెంట్ ద్వారా జూన్ 4న పుదుచ్చేరిలో రాత పరీక్షల్లో యానానికి సంబంధించి గురువారం విడుదల చేసిన ఫలితాల్లో ఆరుగురు విజయం సాధించారు. దీనిలో పి.కృష్ణ వెంకటరెడ్డి, పి.వెంకట సుధాకర్, ఎండి సాదక్ అలీ, ఓలేటి రాజేశ్వరి, అంగాడి దేవి, పి.సుప్రజ ఎంపికయ్యారు. ఎంపికైన వీరిని పలువురు అభినందించారు.

శివన్నారాయణకు ఘన సత్కారం

తాళ్లరేవు : వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, ముమ్మిడివరం ఎఎంసి చైర్మన్ కుడుపూడి శివన్నారాయణను గురువారం పలువురు ఘనంగా సత్కరించారు. పోలేకుర్రు సర్పంచ్ వెంటపల్లి నూకరాజు ఆధ్వర్యంలో స్థానిక పంచాయతీ కార్యాలయంలో శివన్నారాయణను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నూకరాజు, ఎంపిటిసి బల్ల సంధ్యారాణి మాట్లాడారు. అనేక కుటుంబాలను శివన్నారాయణ ఆదుకున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సమనస తమ్మారావు, ఎరికే దుర్గారావు, పలివెల శేషారావు, కుడుపూడి రమణ, కోటి బాలేశ్వరరావు, సచివాలయం, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

హత్య కేసులో సోదరుని అరెస్ట్

ప్రజాశక్తి-అంబాజీపేట

అంబాజీపేట మండలం వాకలగరువుకు చెందిన బొక్కా కృష్ణవేణి హత్య కేసులో పెద్ద తమ్ముడు కాండ్రేగుల బాలయోగిని గురువారం అదుపులోకి తీసుకున్నట్టు ఎస్ఐ ఎ.చైతన్యకుమార్ తెలిపారు. మతురాలి చిన్న సోదరుడు లక్ష్మీనారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పి.గన్నవరం సిఐ డి.ప్రశాంత్ కుమార్ కొత్తపేట డిఎస్‌పి కెవి.రమణ పర్యవేక్షణలో కేసు దర్యాప్తు చేసి నిందితుడిని అరెస్ట్ చేశామని తెలిపారు. వివరాలు ఇవి.. కృష్ణవేణి వివాహం అనంతరం భర్తను వదిలి కొంతకాలం తల్లి తమ్ముళ్ళతో కలిసి ఉంది. అనంతరం గల్ఫ్ దేశం వెళ్లి వచ్చింది. ఆమె తల్లి భూలక్ష్మి తన పుట్టింటి వారిచ్చిన ఎకరం భూమిని కుమార్తె కృష్ణవేణి పేరున రాసింది. కృష్ణవేణికి పిల్లలు లేకపోవడంతో పెద్ద తమ్ముడు బాలయోగి కొడుకు కార్తీక్‌ను పెంచుకొంటోంది. కొంత ఆస్తి రాయమని అక్క కృష్ణవేణితో బాలయోగి తరచూ గొడవపడేవాడు. సుమారు నాలుగు నెలల క్రితం కృష్ణవేణి తన చిన్న తమ్ముడు లక్ష్మీనారాయణకి కుంచెడు భూమి రాసింది. దానిపై బాలయోగి తమకు కూడా కొంత భూమి రాయమని అడగ్గా అందుకు కృష్ణవేణి ఒప్పుకోలేదు. అక్క కృష్ణవేణితో బాలయోగి గొడవపడగా ఆమె భయంతో పారిపోయి ఇంటిలోకి వెళ్లి తలుపులు వేసుకొంది, బాలయోగి ఇంటి వెనక నుండి ఇంట్లోకి ప్రవేశించాడు. దీంతో కృష్ణవేణి ఇంటి తలుపులు తీసుకుని పారిపోతుండగా బాలయోగి గుణపం తీసుకుని ఆమె తలపై బలంగా కొట్టాడు. దీంతో కృష్ణవేణి ఘటనా స్థలంలోని చనిపోయినట్టు పోలీసులు తెలిపారు. నిందితుడు బాలయోగిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

నేడు యానాంలో వైద్య శిబిరం

ప్రజాశక్తి - యానాం

ఒఎన్‌జిసి సహకారంతో స్థానిక చిల్డ్రన్ ఆడిటోరియంలో శుక్రవారం ఉదయం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించనున్నామని ఎంఎల్‌ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ తెలిపారు. ఉత్థాన్ సేవా సమితి, లయన్స్ క్లబ్ యానాం పిల్లారాయ ఈ శిబిరాన్ని నిర్వహిస్తాయన్నారు. పరమహంస యోగానంద నేత్రాలయ ఆఫ్ డివైన్ ఐ ఫౌండేషన్ ద్వారా క్యాటరెక్ట్ ఆపరేషన్లు చేస్తారన్నారు. ఈ శిబిరంలో ఎముకల వైద్య నిపుణులు, పల్మనాలజీ, న్యూరాలజీ, తదితర వ్యాధుల నిపుణులు పాల్గొంటారని, ఉచితంగా మందులు ఇస్తారని తెలిపారు. యానాం మరియు పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

యానాం వార్తలు

మెట్టకూరులో ఎంఎల్ఎ గొల్లపల్లి పర్యటన

ప్రజాశక్తి - యానాం

మెట్టకూరు గ్రామంలో ఇటీవల డెంగ్యూ వ్యాప్తి చెంది ప్రజలు జ్వరాల బారిన పడిన నేపథ్యంలో గురువారం యానాం ఎంఎల్‌ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ ఆ గ్రామంలో పర్యటించారు. ఆయన వెంట పరిపాలనాధికారి మునుస్వామి, మున్సిపల్ ఇన్చార్జి కమిషనర్ ఖండవల్లి రామకష్ణ, ఆసుపత్రి ఎడి పలాస్ కుమార్, ఎలక్ట్రిసిటీ ఎఇ లంక కష్ణారావు తదితరులు ఉన్నారు. జ్వరాల బారిన పడిన ఆయా కుటుంబాలవారిని ఎంఎల్‌ఎ పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పలు జాగ్రత్తలు పాటించాలని కోరారు. అనంతరం మెట్టకుర్రులోని డ్రైన్లను ఎంఎల్‌ఎ పరిశీలించారు. పలుచోట్ల డ్రైన్ల పరిస్థితి అధ్వానంగా ఉండటంతో ఆయన అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిపాలనాధికారి మునుస్వామి, ఇన్చార్జి మున్సిపల్ కమిషనర్‌తో మాట్లాడారు. తక్షణమే పూర్తిస్థాయిలో పారిశుధ్య పనులు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మున్సిపల్ సిబ్బందిలో కొంతమంది సూపర్ వైజర్‌లుగా ఉన్నారని, వీరిలో కొంతమందిని పారిశుధ్య పనుల నిర్వహణకు ఉపయోగించే విధంగా వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. పారిశుధ్య పరిస్థితిని మెరుగు పర్చాలన్నారు. ఆయన వెంట సిఐ షణ్ముగం, ఎస్ఐ నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

252 మందికి పింఛన్ల పంపిణీ

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి మత్స్యశాఖ ద్వారా కొత్తగా మంజూరైన వద్ధాప్య పెన్షన్లను యానాం ఎంఎల్‌ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ పంపిణీ చేశారు. గురువారం స్థానిక మత్స్యశాఖ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. యానాం మత్స్యకారులకు సంబంధించి 252 మందికి వద్ధాప్య పెన్షన్ల ధవపత్రాలను ఎంఎల్‌ఎ గొల్లపల్లి, ప్రాంతీయ పరిపాలనాధికారి మునిస్వామిలు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మాట్లాడుతూ మత్స్యకారుల సంక్షేమానికి కషి చేస్తానని తెలిపారు. ఎప్పటి నుంచో పెన్షన్లు మంజూరు కావడం లేదని, దరఖాస్తు చేసుకున్న చాలా మంది తన దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. ఈ విషయంపై పలుమార్లు ముఖ్యమంత్రిని కోరడం జరిగిందని, తాను దీక్ష చేసినప్పుడు కూడా పెన్షన్లు కోసం గట్టిగా డిమాండ్ చేసినట్టు తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వం స్పందించి సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా సుమారు 550 మందికి పెన్షన్లు మంజూరు కాగా ప్రస్తుతం మత్స్యశాఖ ద్వారా 252 మందికి ఒకేసారి మంజూరు అయినట్టు తెలిపారు. త్వరలో ఒఎన్‌జిసి పరిహారం కూడా మంజూరు అవుతుందని తెలిపారు. పరిహారం లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లోనే జమ చేస్తామని చెప్పారు. పరిహారానికి సంబంధించి ఎవరికీ ఒక్క పైసా కూడా ఎవరూ ఇవ్వవద్దని కోరారు. పరిపాలనాధికారి మునుస్వామి, మత్స్యశాఖ అధికారి గొంతియ్య మాట్లాడారు.

రెడ్‌క్రాస్ సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-అమలాపురం

జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ అందిస్తున్న సేవలు అభినందనీయమని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా జిల్లా రెడ్ క్రాస్ సభ్యులకు సూచించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరం నందు జిల్లా రెడ్ క్రాస్ సంస్థ వార్షికోత్సవాన్ని రెడ్ క్రాస్ సభ్యులతో ఘనంగా నిర్వహించారు. తొలుత జిల్లా కలెక్టర్ సభ్యులకు రెడ్‌క్రాస్ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన కోనసీమ జిల్లాలో పరిపాలన విభాగాల పని తీరును గాడిలో పెట్టేందుకు ఏడాది గడిచిపోయిందని ఇప్పుడు సేవలందించే సమయం ఆసన్నమైనదని పేర్కొన్నారు. తాటాకిల్లు అగ్ని ప్రమాదానికి ఆహుతైన సందర్భంలో రెడ్ క్రాస్ సభ్యులు ఆపన్నస్తం అందించి ఆదుకునే మానవత్వంతో కూడిన సేవలో ముందంజలో ఉండాలన్నారు. బాధితులకు రెడ్ క్రాస్ సభ్యులు అందించే సేవలు వెలకట్టలేమన్నారు. ఒఎన్‌జిసి వారి సిఎస్‌ఆర్ నిధుల సహకారంతో రాజోలు, ముమ్మిడివరం, మండపేట, రామచంద్రపురంలో డయాలసిస్ సెంటర్లు ఏర్పాటు చేసే యోచన ఉందన్నారు. ప్రస్తుతం రోడ్డు ప్రమాదాలలో గాయపడిన వారికి ట్రామా కేర్ కేంద్రాలు అందుబాటులో లేవని వాటిని కూడా అందుబాటు లో తెచ్చేందుకు తమ వంతు కృషి చేస్తానన్నారు. అనంతరం రెడ్ క్రాస్ పేట్ర న్ సభ్యులను ఘనంగా సన్మానించారు. స్టేట్ కోఆర్డినేటర్ కుమాం, సెక్రెటరీ శర్మ, ప్రెసిడెంట్ కె.నారాయణ సభ్యులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా

ముస్లిముల గుండెల్లో జగనన్న స్థానం పదిలం

జిల్లా వక్ఫ్ బోర్డు అధ్యక్షుడు మహ్మద్ ఆరిఫ్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

నవ్యాంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి నేరుగా హజ్ యాత్రకు వెళ్లే ఏర్పాటు చేసి మైనార్టీల హృదయాల్లో తన స్థానాన్ని సుస్థిరం చేసుకున్న ఏకైక నాయకుడు వైఎస్.జగన్మోహన్‌రెడ్డి అని జిల్లా వక్ఫ్ బోర్డ్ అధ్యక్షుడు మహ్మద్ ఆరిఫ్ పేర్కొన్నారు. నగరంలోని తన స్వగహంలో జిల్లా కమిటీ సభ్యులతో కలిసి ముఖ్యమంత్రికి జిల్లా ముస్లిముల తరుపున ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా 'హర్ దిల్ మే వైఎస్‌ఆర్, హమ్ సబ్ జగన్‌కే సాత్' అనే కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని అన్ని మసీదులకు వెళ్లి ఇమామ్, హౌజన్‌ల గౌరవ వేతన వివరాలు తెలుసుకొని, మసీదు యొక్క స్థితిగతుల ను పరిశీలించి, స్థానికంగా వారికున్న అవసరాలను తెలుసుకొని నేరుగా జగనన్నకి ఈ విషయాన్ని తెలియజేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. హజ్ యాత్రికులపై అదనపు భారం పడకుండా దాదాపు 15 కోట్ల రూపాయలు తక్షణం విడుదల చేసి, జగనన్న మైనార్టీల పట్ల తనకున్న ప్రేమను చాటుకున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో మైనార్టీలు నూటికి నూరు శాతం జగనన్న వెంట నడుస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా వైస్ చైర్మన్ షేక్ వజీరుద్దీన్, జిల్లా డైరెక్టర్లు షట్టర్ భాష, సయ్యద్ రబ్బాని, షేక్ అహ్మద్, పఠాన్ రహీం,జఫ్రుల్లా ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

అన్నదానంలో పాల్గొన్న ఎంఎల్ఎ నాయుడు

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

ఉండ్రాజవరంలో నూతనంగా నిర్మించిన వెంకటేశ్వరస్వామి ఆలయంలో గురువారం నిర్వహించిన అన్నదానంలో నిడదవోలు ఎంఎల్‌ఎ జి.శ్రీనివాస్‌నాయుడు పాల్గొన్నారు. తొలుత ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం వద్ద ఏర్పాటుచేసిన అన్నదానంలో భక్తులకు స్వయంగా ఆయన వడ్డించారు. ఈ కార్య క్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బూరుగుపల్లి సుబ్బారావు, కె.సావ రం ఎంపిటిసి సభ్యులు నాగినీడి వెంకటేశ్వరరావు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆయాలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

ప్రజాశక్తి - గోపాలపురం

ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న స్వీపర్లు, ఆయాలను నాలుగో తరగతి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, నెలకు రూ.11,500 వేతనం చెల్లించాలని ఎఐటియుసి రాష్ట్ర నాయకులు కంకిపాటి బుజ్జిబాబు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఆయాలు, స్వీపర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బుజ్జిబాబు మాట్లాడారు. 108జిఒ ప్రకారం పనికి తగిన వేతనాన్ని ఆయాలకు, స్వీపర్లకు ఇవ్వాలన్నారు. 2005 నుంచి పనిచేస్తున్న వర్కర్లను విధుల్లో కొనసాగించాలన్నారు. ప్రతి నెల రెండు రోజులు సెలవు దినాలుగా ప్రభుత్వం ప్రకటించాలని కోరారు. మే జూన్ నెలలకు పూర్తిస్థాయి జీతాలు ఇప్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎంపిడిఒ ఆర్.శ్రీదేవికి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో స్వీపర్లు, ఆయాలు మంగమ్మ, దుర్గమ్మ, పోచమ్మ, బేబీ, శాంతకుమారి, మంగ పాల్గొన్నారు.

విద్యార్థులకు బస్‌పాస్‌ల జారీ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

రాజమహేంద్రవరం డిపోలో 2023-2024 ఏడాదికి సంబంధించి విద్యార్థులకు ఉచిత బస్‌పాస్‌లను అందిస్తున్నామని డిపో మేనేజర్ షబ్నం గురువారం ప్రకటనలో తెలిపారు. ఒక నెల, మూడు నెలలు, ఏడాది కాలపరిమితితో బస్‌పాస్‌లను జారీ చేస్తామన్నారు. టెన్త్, ఇంటర్, పాలిటెక్నిక్ విద్యార్థులకు 30 ఏప్రిల్ 2024 వరకు డిగ్రీ కోర్సులు చదువు విద్యార్థులకు 31మే 2024 వరకు, ఐటిఐ విద్యార్థులకు ఆగష్టు 2023 నుంచి జూలై 2024 వరకు బస్‌పాస్‌లు ఇస్తామన్నారు. ఎలిమెంటరీ, హైస్కూల్ విద్యార్థులకు 12 జులై 2024 వరకూ ఫ్రీ, పేమెంట్ బస్సు పాసులు ఇస్తామన్నారు.

బాలలతో పనులు చేయిస్తే చర్యలు

ప్రజాశక్తి - గోపాలపురం

పద్నాలుగేళ్లలోపు పిల్లలతో పనులు చేయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని సహాయ కార్మిక అధికారి బి.లక్ష్మణ్‌కుమార్ హెచ్చరించారు. గురువారం కలెక్టర్ ఆదేశాల మేరకు కొవ్వూరు సహాయక కార్మిక అధికారి, చైల్డ్ లైన్ టీం ఏలూరు, పోలీసుల బృందం గోపాలపురం, పరిసర ప్రాంతాల్లో బాల కార్మికులను గుర్తించేందుకు తనిఖీలు నిర్వహించారు. లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ 14 ఏళ్లలోపు బాలలు తప్పని సరిగా చదువుకోవాలన్నారు. నిరుపేద తల్లిదండ్రులకు డబ్బులను ఆశ చూపించి చదువుకునే పిల్లలను బాల కార్మికులుగా మార్చి వెట్టి చాకిరి చేయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో భాగంగా కిరణ జనరల్ స్టోర్స్‌లో పనిచేస్తున్న బాల కార్మికుడిని గుర్తించినట్లు తెలిపారు. కార్యక్రమంలో చైల్డ్ లైన్ టీం మెంబర్ జిజె.ప్రసాద్, ఎఎస్ఐ రామసత్యనారాయణ, హెచ్‌సి సత్యానందం, కానిస్టేబుల్స్ సత్యనారాయణ, సూరిబాబు సిబ్బంది పాల్గొన్నారు.

జి.అగ్రహారం ఉపసర్పంచ్‌గా యార్లగడ్డ ఏకగ్రీవం

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

అమలాపురం మండలం జి.అగ్రహారం ఉపసర్పంచ్‌గా యార్లగడ్డ వెంకటేశ్వరరావు గురువారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇటీవల రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన ఉపసర్పంచ్ క్యాజువల్ వేకెన్సీస్ ఎలక్షన్ నోటిఫికేషన్ ను అనుసరించి జిల్లా గ్రామ పంచాయతీ అధికారి నియమించిన అధీకృత అధికారి యు.నాగేంద్ర అధ్యక్షతన జి.అగ్రహారం గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ ఎన్నిక సర్పంచ్ పెద్దిరెడ్డి రామచంద్రరావు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ ఎన్నికలో 2 వ వార్డు సభ్యులు కుడుపూడి నాగరాజు, 9 వ వార్డు సభ్యులు యార్లగడ్డ వెంకటేశ్వరారావు లను ఉపసర్పంచ్ పదవికి ప్రతిపాదించారు. వీరిని 10 వ వార్డు సభ్యులు అనుపిండి సీతారామయ్యా బలపరిచారు.ఈ ఎన్నికలో యార్లగడ్డ వెంకటేశ్వర రావు ఏకగ్రీవంగా జి అగ్రహారం గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ పదవికి ఎన్నికయ్యారు. సెక్రెటరీ వి.రమా శైలజ, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

రాయవరం ఎంపిడిఒగా నరేంద్రరెడ్డి బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-మండపేట

రాయవరం మండల అభివృద్ధి అధికారిగా కే. నరేంద్రరెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. కాకినాడ జిల్లాలోని జెడ్‌పి కార్యాలయంలో అడ్మినిస్ట్రేటర్ అధికారిగా పనిచేసిన ఈయన ఉద్యోగోన్నతిలో భాగంగా ఇక్కడకు ఎంపిడిఒగా వచ్చారు. ఆయనకు కార్యాలయపు సిబ్బంది అభినందనలు తెలిపారు.

అర్తమూరు పంచాయతీ కార్యదర్శిగా అనిల్ కుమార్

ప్రజాశక్తి-మండపేట

అర్తమూరు గ్రామపంచాయతీ కార్యదర్శిగా ఎస్.అనిల్ కుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇదే మండలంలో మారేడుబాక గ్రామంలో కార్యదర్శిగా పనిచేసిన ఈయన సాధారణ బదిలీల్లో భాగంగా ఇక్కడకు వచ్చారు. అనిల్ కు ఉద్యోగులు శుభాకాంక్షలు తెలియజేశారు.

విద్యుత్ కోతలపై నిరసన

ప్రజాశక్తి - మామిడికుదురు

వేలా పాళా లేని విద్యుత్ కోతలు తీరును నిరసిస్తూ మండల జనసేన పార్టీ ఆధ్వర్యంలో గురువారం మామిడికుదురు మండల పరిషత్ కార్యాలయం ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు నిరసన తెలిపారు. వేళా పాలా లేని విద్యుత్ కోతలతో కుటీర పరిశ్రమలతో ఉపాధి పొందేవారు విద్యుత్ ఆధారంగా జీవించే చేతివత్తులు వారు ఉపాధి కోల్పోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. డిప్యూటీ ఎంపిడిఒ కారుపల్లి వెంకటేశ్వరరావు, విద్యుత్ అధికారికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు జాలెం శ్రీనివాస్ రాజా, సర్పంచుల సమాఖ్య అధ్యక్షులు అడబాల తాతకాపు తదితరులు పాల్గొన్నారు.

In the Court of the 1st Addl. Senior Civil Judge, Rajahmundry
E.P. No. 65 of 2016
O.S. No. 310 of 2003

Between:
M.China Veerraju ...D.Hr
AND
Y.Mahesh and another ...J.Drs

J.Dr No.1: Yerra Mahesh, S/o. Madhava Rao, Hindu, aged 58 years, Business, 45-39-12, Gorakshanapeta, Rajahmundry.
J.Dr No.2: Yerra Venkata Lakshmi, W/o. Mahesh, Hindu, aged 52 years, 45-39-12, Gorakshanapeta, Rajahmundry.

Whereas the above named D.Hr filed the above E.P. No. 65 of 2016 in O.S. No. 310 of 2003 on the file of 1st Addl. Senior Civil Judge, Rajamahendravaram to sell the E.P. schedule property in public auction for recovery of decreetal amount. The above case stands posted to **19-06-2023 for your appearance at 10.30 A.M.** before the said court. Take notice that if you fail to appear before the said court on that day, the matter will be proceeded ex-parte in your absence.

S.KUMAR, Advocate
H.No. 78-10-10, Syamala Nagar
Rajahmundry

In the Court of the Hon'ble Prl. Dist. Judge at Eluru, W.G.Dist.,
M.V.O.P. 501/2021

Between:
Undurthi Bapiraju ...Petitioner
AND
Kondaveeti Veera Venkata Subrahmanyam & Others ...Respondents

R-1: Kondaveeti Veera Venkata Subrahmanyam, S/o. Sundara Rao, R/o. Kotilingala Peta, Beside Sivalayam Temple, Sriram Nagar, Rajamahendravaram, E.G.Dist.,
R-2: Saligram Veera Venkata Satyanarayana, S/o. Not known, R/o. H.No. 14-137/5, Shantipuram, Pidimgoyya, Rajahmundry Rural, E.G.Dist.,

మీరు పై తెలిపిన MVOP 501/2021 లో పై తెలిపిన 1వ, 2వ ప్రతివాది అయివున్నారు. మీకు ఎన్నిసార్లు సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. పై తెలిపిన Principal Dist. Judge, Eluru వారి కోర్టు వారి యొక్క ఉత్తరువు ప్రకారం మీరు **జూన్ నెల 28వ తేదీ 2023వ సంll రం ఉదయం గంll 10.30 నిll లకు** హాజరు కావలెను. లేని ఎడల సదరు విషయమై మీకు పరోక్షముగా విచారించి తీర్మానము చేయుదురని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)
వాయిదా తేదీ: 28-06-2023

T.MADHU, Advocate
Eluru, Cell: 9494417090

మహారాజశ్రీ 2వ అదనపు జిల్లా జడ్జి కోర్టు వారి దివ్య సముఖమునకు, అమలాపురం
O.S. No. 1/2021

Between:
కంభంపాటి కృష్ణ వినాయక్ -వాది
AND
కంభంపాటి శ్రీహరి శంకరరావు & Others -ప్రతివాదులు

పేపరు ప్రకటన

ప్రతివాదులు:
D-1: కంభంపాటి శ్రీహరి శంకరరావు, S/o. లేటు శేషగిరిరావు, హిందు, వయస్సు 64 సంll లు, డోర్ నెం. 1-2-365/7, శ్రీ నిలయం అపార్టుమెంట్, ఫ్లాట్ నెం.22, Near ఇందిరా పార్కు, హైదరాబాద్ పిన్: 500029.
D-6: చింతపల్లి సముద్రుడు, S/o. విస్సయ్య, హిందు, వయస్సు 65 సంll లు, బి.దొడ్డవరం, మామిడికుదురు మండలం.
D-7: చింతపల్లి సత్యనారాయణ, S/o. నరసన్న, హిందు, వయస్సు 65 సంll లు, బి.దొడ్డవరం, మామిడికుదురు మండలం.
D-9: చింతపల్లి శ్రీనువాసరావు, S/o. లేటు సముద్రుడు, హిందువు, వయస్సు 40 సంll లు, బి.దొడ్డవరం, మామిడికుదురు మండలం.
D-10: చింతపల్లి విశ్వనాధం, S/o. లేటు సముద్రుడు, హిందు, వయస్సు 65 సంll లు, బి.దొడ్డవరం, మామిడికుదురు మండలం.

పై నంబరు దావాలో O.S. No. 1/2021 లో ప్రతివాదులు అయిన D1, D6, D7, D9, D10 లకు ఎన్నిసార్లు దావా సమన్లు పంపించినను మీకు అమలు జరిగియుండలేదు. శ్రీ కోర్టు వారి ఉత్తర్వు ప్రకారం ప్రతివాదులు అయిన D1, D6, D7, D9 మరియు D10 లకు పేపరు ప్రకటన వేయమని ఆర్డరు పాస్ చేసినారు, వాయిదా **ది. 14-6-2023వ తేదీన వాయిదా అయివున్నది.** ప్రతివాదులు అయిన D1, D6, D7, D9 మరియు D10 లు స్వయంగా గాని, మీ ప్లీడరు గారు ద్వారా గాని వాయిదా రోజున కోర్టు నందు హాజరు కావలెను. లేనిచో పరోక్షముగా తీర్మానితులు అవుదురు.

వాయిదా: 14-6-2023, సమయం: 10.30 నిll లకు

Sri **K.MALLAPA RAJU**
Sri **K.G.SRIRAM**
Advocates, Amalapuram

మహారాజశ్రీ 9వ అడిషినల్ జిల్లా జడ్జి వారి కోర్టు మరియు ఫ్యామిలీ కోర్టు, రాజమహేంద్రవరం
A.S. No. 170/2017

Between:
Medapati Venkata Rama Reddy ...Plaintiff
AND
Murla Rajareddy and Others ...Respondents

R-1: Murla Rajareddy, S/o. Sanyasireddy, Hindu, aged 52 years, Salesman, GCC, Tadepalli, MRO Court, Rampachodavaram Mandal, E.G.Dt., ...1st Respondent

పై నంబరు పిటీషన్‌లో 1వ రెస్పాండెంటు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 14-6-2023 సంll రం తేదీ ఉదయం 10.30 నిll లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటిషన్‌ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
జి.ఎస్.ఎస్.మురళీమోహన్
రాజమండ్రి **జి.వి.రామలక్ష్మి**
30-5-2023 అడ్వకేట్స్, రాజమండ్రి

మహారాజశ్రీ 2వ అడిషినల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
O.S. No. 318/2015

Between:
Katta Rama Krishna ...Plaintiff
AND
Neela Suseela (died) and Others ...Defendants

D-3: Neela Satyanarayana, S/o. late Macharayya, Hindu, aged 44 years, D.No. 2-103/B, Tapeswaram, Mandapeta Mandal, East Godavari District.
D-4: Smt. Dunga Venkata Ramana, W/o. Suryanarayana, Hindu, aged 46 years, Husband's Protection, D.No. 9-86, Near Water Tanks, Dwarapudi, East Godavari District.
D-5: Smt. Pilli Adilakshmi, W/o. Krishna, Hindu, aged 45 years, D.No. 32-10-15, Meraka Veedhi, Rajamahendravaram, E.G.Dt., ...3, 4, 5 Defendants

పై నంబరు దావాలో 3, 4, 5 ప్రతివాదులు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 14-6-2023 సంll రం తేదీ ఉదయం 10.30 నిll లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
జి.ఎస్.ఎస్.మురళీమోహన్
రాజమండ్రి **జి.వి.రామలక్ష్మి**
30-5-2023 అడ్వకేట్స్, రాజమండ్రి